

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 274 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 31, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ప్రకటనలకే పరిమితమా..!







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారా

రాజకీయ అభివృద్ధిపై ఉన్న శ్రద్ధ ప్రజాభివృద్ధిపై ఎందుకు లేదు

అభివృద్ధి నిధులలో గోల్మాల్ జరుగుతుందా !?

ప్రజలపై విపరీతమైన పన్నుల భారం పెంచుతున్నారు

శంకుస్థాపనలు చేస్తున్నారు పనులు పూర్తి చేయడం మర్చిపోతున్నారు

రాజకీయ శక్తులన్నీ రాజీలేని సంపాదకులే

బలవంతంగా పన్నుల పసరాల్లకు పాల్పడుతున్నారు

నిధుల సేకరణలో జమ చేయబడుతున్న సొమ్ముకు లెక్కలు ఎక్కడ

ప్రభుత్వ పనులన్నీ సగంలోనే ఆగిపోతున్నాయి

ప్రైవేట్ పనులన్నీ చకచకా జరుగుతున్నాయి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజా సేవకు కట్టుబడుతున్న నాయకుల నిజాయితీ ఎక్కడని డాక్టర్ బరిగెల శివ ప్రశ్నించారు. అప్పులను సేకరించడంలో ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదని సేకరించబడుతున్న అప్పులకు అంతే సమానంగా అభివృద్ధి చేయడంలో మాత్రం వెనుకబడుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చండని నాయకులను అడిగారు. నమ్మించి ప్రజలను మీరు మోసగిస్తే తిరిగి మిమ్మల్ని ప్రజలు మోసగిస్తారు జాగ్రత్తని గుర్తుకు చేశారు. ఉన్నపాటుగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు అల్లాడుతున్నారని వరి మందు లభించక అరిగోస పడుతున్నారని తెలిపారు. రోజువారీగా ప్రభుత్వాల కార్యాలయాల పరిధిలో అనేక ప్రకటనలు విడుదల చేస్తూ వాటన్నిటికీ సమతుల్యంగా అభివృద్ధి పనులను మాత్రం ముమ్మాటికి చేయడం లేదన్నారు. ప్రజలకు పలువిదాల హామీలు ఇచ్చి అధికారంలోనికి వచ్చిన ప్రభుత్వం హామీల నెరవేర్పులో మాత్రం అందరాని ఆలస్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. పాత పద్ధతిలోనే సంక్షేమ పథకాల అమలు కొనసాగిస్తూ కాలం గడుపుతుందన్నారు. నిధుల సేకరణలో ప్రభుత్వం అన్ని విధాల రాబడులను తూచా తప్పకుండా రాబట్టుకుంటుందని నిధుల సేకరణలో ఎక్కడ జాప్యంచేయకుండా కావలసినంత సొమ్మును జమ చేసుకుంటూ జమ చేయబడుతున్న సొమ్ముకు లెక్కలను చూపించడంలో విఫలమవుతుందన్నారు. రాష్ట్రంలోప్రతిపక్షాలు పల్లె పల్లెన తిరుగుతూ ప్రజా సమస్యల పైన

- మిగతా 2లో..

## తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణలో స్థానిక సంస్థల

ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

2




## పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందకు కృషి

సురవరం సంస్మరణ సభలో సిఎం రేంవత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్30(జై భీమ్ న్యూస్):

పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో

- మిగతా 2లో..



## తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్

వివరాలు 2లో

## హాస్టల్ డైరెక్టర్ తీరుపై విద్యార్థుల ధర్నా..

జనరల్ బిల్లులను మెస్ బిల్లులలో కలుపుతున్నారు ?

నాసిరకం భోజనం తింటున్న విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారు

మే నెలలో విద్యార్థులకు బిల్లులు ఎలా వేశారు

నాణ్యతలేని వంట సామాగ్రి విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది

ఆడిట్లో దొరకకుండా వెండర్ల వద్ద ఎక్కువ బిల్లులు వేయించుకుంటున్నారు ?

హాస్టల్స్ అవినీతిపై క్షేత్రస్థాయి విచారణ కమిటీ వేయాలి

కేయూ కామన్మెస్ ధర్నాలో విద్యార్థుల ఆవేదన

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ప్రకటనలకే పరిమితమా !

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాలను నిలదీయాల్సింది పోయి హైదరాబాద్ కే పరిమితమయ్యారన్నారు.తెలుగు రాష్ట్రాలలో ఆంధ్ర పెత్తనం తెలంగాణలో ఇంకా కొనసాగుతుందని దానివల్ల తెలంగాణ ప్రజలలో ఆత్మగౌరవం బలహీనపడుతుందన్నారు.ఏ కాంట్రాక్టు టెండర్ పనులలో చూసిన ఆంధ్ర కాంట్రాక్టర్లే కనిపిస్తున్నారన్నారు.ఏ ప్రభుత్వమైనా ప్రజలను అణిచివేయడంలో మాత్రం ఎక్కడలేని చాకచక్యతను ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా హోర్డింగులతో గొప్ప ప్రచారాలు చేసుకుంటూ అభివృద్ధి పనులను బ్రహ్మాండంగా చేపడుతున్నామని తెలంగాణ ప్రజలను నమ్మిస్తున్నారన్నారు.నమ్మకంగా పనిచేస్తున్న నాయకులెవరు నమ్మకం లేకుండా పనిచేస్తున్న నాయకులెవరో ప్రజలు ఎప్పుడో తెల్చుకున్నారన్నారు.ప్రజాసేవలో నిజాయితీని కనపరచలేకపోతున్న నాయకులను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను పట్టించుకున్న దాఖలాలు లేకపోగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను బలోపేతం చేయడానికి డిపిఆర్ నివేదికలను తెప్పించుకొని ఇప్పటివరకు నిధులను మంజూరు చేయలేకపోయారన్నారు.ప్రభుత్వ వ్యవస్థల అభివృద్ధికి మాత్రం నిధులు కొదవగా చూపిస్తున్నారు గాని కాంట్రాక్టు అభివృద్ధి పనులకు మాత్రం వేల కోట్ల రూపాయల నిధులను ఉన్నపాటుగా మంజూరు చేస్తున్నారన్నారు.అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న బడ్జెట్ పత్రాలలో శాఖల వారీగా కేటాయించబడుతున్న నిధులను ఎందుకు విడుదల చేయడం లేదంటూ నిలదీశారు.కొత్తరకం శంకుస్థాపనలతో వెలిగిపోతున్న శిలాఫలకాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కాంట్రాక్టు రూపంలో నిర్మించబడుతున్న భవన నిర్మాణాలలో ప్రభుత్వ సొమ్మును బాదుడే బాదుడు లాగా సంపాదిస్తున్నారన్నారు.రోడ్ల నిర్మాణాలలో సిసి రోడ్ల నిర్మాణాలలో దోసుకునుడుకు అంతులేకుండా పోతుందని నిర్ణీత బిల్లులను పరిమితులకు మించి నిదుల రూపంలో ప్రభుత్వ సొమ్మును రాబట్టుకుంటున్నారన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఒకరకంగా చెప్పాలంటే ఆర్డినెన్స్ తీసుకొచ్చినంత పని చేసి పాత పద్ధతిలోనే పెన్షన్స్ విధానాలను కొనసాగిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎగనామం పెట్టారన్నారు.ప్రజాసేవే ప్రాముఖ్యమని ప్రజలను నమ్మించి ప్రజల ప్రాణాలు పోతున్న చూస్తూ ఊరుకుంటున్నారన్నారు.రాజకీయ నాయకులు అందరూ ఆదర్శవంతులైతే అభివృద్ధి ఎందుకు మాటున పడుతుందన్నారు.రాజకీయ నాయకులు చేస్తున్న సేవలకు మార్కులు వేయాల్సింది మాత్రం ప్రజలేనన్న సంగతిని ఎప్పుడు మర్చిపోకూడదన్నారు.పాతవి తోడనీకే ఇంచుమించు 22 నెలల సమయం పట్టిందని కొత్త ప్రాజెక్టుల నిర్మాణం ఎప్పుడు మొదలవుతుందో ప్రభుత్వానికే తోచడం లేదన్నారు.రోజు బోలెడన్ని ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలకు ఎనలేని ఆశలను ఎనలేని నమ్మకాన్ని కల్పిస్తూ మాయ చేస్తున్నరన్నారు.ప్రభుత్వ కార్యాలయాల వ్యవధిలో విడుదల చేస్తున్న ప్రకటనలు అన్నిటిని ప్రజాసేవ రూపంలో నెరవేరుస్తున్నారా నీరుగారిస్తున్నారా నాయకులకు, అధికారులకే తెలియాలన్నారు.ప్రభుత్వ వ్యవస్థలలోని సాధారణ అధికారులు, ఉన్నతాధికారులు కూడా ప్రభుత్వానికే వత్తాసు పలుకుతూ అన్నీ చేస్తున్నమన్నట్లుగా గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారు తప్ప అభివృద్ధిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దలేకపోతున్నారన్నారు. ప్రజల వద్దకే ప్రజాపాలనంటూ ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నారన్నారని విమర్శించారు.ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఒక అద్భుతమైన వరం లాంటిదని దానిని సద్వినియోగపరచుకోవడంలో రాజకీయ నాయకులు ఎంత మేర సఫలీకృతులు అవుతున్నారో ప్రజలు ఎప్పటికప్పుడు నిర్ధారించుకుంటున్నారన్నారు. ఎక్కువ శాతం నాయకులు రాజకీయ జీవితాన్ని దుర్బలంగా కొనసాగిస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉన్నామని బహు గొప్ప మాటలతో ఇంకా ప్రజలను నమ్మించే పనిలోనే ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ఎంతో జ్ఞానవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చెందాల్సి ఉండగా విద్యాశాఖ ప్రైవేటు వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను కాలరాస్తున్నారన్నారు.ఇప్పటికీ విద్యార్థుల పాత ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంలో ప్రభుత్వం విద్యార్థులకు ఏం సమాధానం చెప్పాలో తోచక వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తుందన్నారు.వ్యవసాయ శాఖ అత్యంత బాధలోనికి నెట్టు వేయబడిందని,పోలీస్ శాఖలో ప్రజారక్షణ కన్నా పోస్టింగ్ లకే ప్రాధాన్యతనిస్తున్న రాజకీయ నాయకులు,పోలీస్ అధికారుల తీరును ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. ఆరోగ్యశాఖ సేవలు అభివృద్ధి చెందినట్లుగా ఎక్కడ ఆనవాళ్లు కనిపించడం లేదన్నారు.రెవెన్యూ శాఖ సేవలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయా మరుగున పడ్డాయ ప్రభుత్వానికే పొంతన లేదన్నారు.విద్యుత్ శాఖ సేవలు ఉన్నత స్థాయిలో ఎక్కువ మెగావాట్ల విద్యుత్తు ప్రైవేటు సంస్థలకు చేకూరుస్తూ సహకరిస్తున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలకు యూనిట్ల రూపంలో కరెంటు బిల్లులను లెక్కలేనంతగా బాదేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జరగవలసిన అభివృద్ధిని గణాంకాల రూపంలో ప్రజలకు తెలియజేయడంలో నాయకులు ఎందుకు వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ప్రకటనలకు ప్రజాసేవకు సరి సమానమైన అభివృద్ధిని బలోపేతాన్ని గణాంకాల రూపంలో ప్రజలకు చేరవేయగలిగినప్పుడే ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రకటనలకు విలువ ఉంటుందని కరాకండిగా చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకుల చుట్టూ జోకుడు వ్యవస్థకు పెద్దపీటవేయబడుతూ ప్రజాసేవకు,ప్రజాభివృద్ధికి పాత ప్రభుత్వాల లోపాలను ఎత్తి చూపిస్తూ కాలం గడుపుతున్నారు.నిండు వర్షంలో నిండ మునిగిన పలు ప్రాంతాలను, ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ విధమైన సహాయక చర్యలు చేపడుతుందో ఎంత శాతం ఆర్థిక నిధులను విడుదల చేసి సహకరిస్తుందో ప్రకటన రూపంలో విడుదల చేస్తున్న పనితనాన్ని పరీక్షించాలన్నారు.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

మొదటి పేజీ తరువాయి

సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంధ్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి



సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం



దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ డైరెక్టర్ తీరుపై విద్యార్థుల ధర్నా..

జనరల్ బిల్లులను మెస్ బిల్లులలో కలుపుతున్నారు ?
నాసిరకం భోజనం తింటున్న విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారు
మే నెలలో విద్యార్థులకు బిల్లులు ఎలా వేశారు
నాణ్యతలేని వంట సామాగ్రి విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది
ఆడిట్లో దొరకకుండా వెండర్ల వద్ద ఎక్కువ బిల్లులు వేయించుకుంటున్నారు ?
హాస్టల్స్ అవినీతిపై క్షేత్రస్థాయి విచారణ కమిటీ వేయాలి
కేయూ కామన్మెస్ ధర్నాలో విద్యార్థుల ఆవేదన



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

విద్యార్థులపై కేయూ హాస్టల్స్ డైరెక్టర్ ఎల్ పి రాజ్ కుమార్ అహంకారపూరితమైన దురుసుతనాన్ని ప్రదర్శించారని విద్యార్థులు శనివారం మధ్యాహ్నం కామన్ మెస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికిని హాస్టల్ డైరెక్టర్ పట్టించుకోవడంలేదని విద్యార్థులు వాపోయారు.విద్యార్థులు చెల్లిస్తున్న రెన్యువల్ ఫీ తగ్గించాలని హాస్టల్ డైరెక్టర్ కు పలుమార్లు తెలియజేసినప్పటికీ విద్యార్థులతో డైరెక్టర్ దురుసుగా మాట్లాడినట్లు విద్యార్థులు తెలిపారు.మీ దిక్కున కాడ చెప్పుకోపోండి మార్చేది లేదంటూ తెగేసి చెప్పినట్లు అన్నట్లుగా విద్యార్థులు తెలియజేస్తూ ధర్నా నిర్వహించినట్లు చెప్పారు.గొడవ ముదురుతుండడంతో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం కేయూ ఎస్సై రవీందర్ ధర్నా ప్రాంతానికి చేరుకొని విద్యార్థులతో చర్చించి వాళ్ళ డిమాండ్కు తగిన న్యాయం చేస్తామని రిజిస్ట్రార్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.ఇలా ఉండగా హాస్టల్స్ పరిపాలన పట్ల విద్యార్థులు వాళ్ళ బాధను వెలిబుచ్చారు.మెస్ కార్డ్స్ తీసుకొని భోజనం చేయని విద్యార్థుల లిస్టును పక్కన పెట్టాల్సిన అధికారులు మినిమం చార్జెస్ పైన వాళ్లపై బలవంతపు మెస్ బిల్లులు వేస్తున్నారని వాపోయారు.మే నెలలో సెలవులు ఉన్నప్పటికిని ప్రతి విద్యార్థిపై 2200మొదలుకొని 2300 వందల వరకు మెస్ బిల్లులు వేస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.జనరల్ బిల్స్ అన్ని విద్యార్థుల మెస్ బిల్స్ లలో జమ చేస్తున్నట్లు మెనూకు విరుద్ధంగా విద్యార్థులపై అధిక భారమైన బిల్లులు వేస్తున్నారని దానివల్ల విద్యార్థులు మనోవేదనకు గురైతున్నట్లు తెలిపారు. వెండర్ దారుల దగ్గర నుండి నాసిరకం వంటసామాగ్రిని తీసుకొని విద్యార్థులకు వండి పెడుతుండడంతో నాసిరకం భోజనాన్ని తింటున్న విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని ఎక్కువ శాతం విద్యార్థులకు భోజనం పడటం లేదని తీవ్రమైన బాధను వ్యక్తపరుస్తున్నారు.హాస్టల్స్ పద్ధతిని హాస్టల్ డైరెక్టర్ తీరును మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని విద్యార్థులు హెచ్చరించారు.

## తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌కు తాజాగా అధికారికంగా లేఖ రాసింది. ఈ లేఖతో స్థానిక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన లేఖ ఆధారంగా.. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఓటర్ల జాబితా ప్రచురణ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని సూచించింది.

**ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం..**


తెలంగాణలో గ్రామ పంచాయతీలకు దాదాపు ఐదేళ్లుగా ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ పాలక మండళ్ల కాలపరిమితి ముగియడంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అయితే స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టు అనేకసార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గతంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం కోర్టుకు తెలిపినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రక్రియ ఆలస్యమైంది. తాజా హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు ప్రారంభించింది.

**ఓటర్ల జాబితాపై దృష్టి..**

ఎన్నికల సంఘం ప్రధానంగా ఓటర్ల జాబితాపై దృష్టి సారించింది. ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే వాటిని సవరించి, తుది జాబితాను త్వరగా ప్రచురించాలని ఆదేశించింది. గ్రామాలు, మండలాల వారీగా ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని అధికారులకు సూచించింది. ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి ఇది చాలా ముఖ్యమని పేర్కొంది.

**రాజకీయ పార్టీల స్పందన..**

ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా విడుదలయ్యే అవకాశం ఉండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడే సన్నాహాలు ప్రారంభించాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచారం వ్యూహాలపై దృష్టి సారిస్తున్నాయి. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇది ఒక మంచి అవకాశం అని పార్టీలు భావిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల బలాబలాలను, ప్రజల్లో ఉన్న ఆదరణను తెలియజేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమ గ్రామాలకు అవసరమైన సర్పంచ్‌లను ఎన్నుకోనున్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడగానే రాజకీయ సందడి మరింతగా పెరుగుతుంది. ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజాస్వామ్య ప్రక్రియకు బలం చేకూర్చనున్నాయి.




## తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్

అనకాపల్లి,ఆగస్ట్30(జై భీమ్ న్యూస్): తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరుగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

## ఆసియా కప్ క్రికెట్ మేనేజర్‌గా ప్రశాంత్

అభినందించిన డిప్యూటి సిఎం పవన్

**విశాఖపట్నం,ఆగస్ట్30(జై భీమ్ న్యూస్):**

దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ-20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ- సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఇది మనకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

**కుప్పం,ఆగస్ట్30(జై భీమ్ న్యూస్) :**

రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం.

## కే.యు పరీక్షల విభాగ అదనపు నియంత్రణ అధికారిగా డాక్టర్ పి. శ్రీనివాస్ నియామకం





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిక్షల విభాగ అదనపు పరిక్షల నియంత్రణ అధికారి గా బయో టెక్నాలజీ విభాగ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీనివాస్ ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు, డాక్టర్ శ్రీనివాస్ 2010 వ సంవత్సరం లో సహాయ ఆచార్యులు గా ప్రవేశించిన శ్రీనివాస్ వసతిగృహ సంయక్త సంచాలకులు గా, బయో టెక్నాలజీ విభాగ అధిపతి గా, పాఠ్య ప్రణాళిక అద్యక్షులు గా పని చేసారు, డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో 6 గురు డాక్టరేట్ పొందారు, మూడు రీసెర్చ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ శ్రీనివాస్ ను అబినందిచారు.

## కే.యూ మహిళా పీ.జీ కాలేజీ నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ బి. ఎస్.ఎల్. సౌజన్య నియామకం



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

సుబేదారి, కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా పి.జి. కాలేజీ నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ బి.ఎస్.ఎల్.సౌజన్య ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ సౌజన్య ప్రస్తుతం పరిక్షల విభాగ అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి గా ఉన్నారు, గతం లో డాక్టర్ సౌజన్య జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గా, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ పరిక్షల విభాగ కంట్రోలర్ గా, గణిత శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాలిక అధ్యక్షురాలు గా ఉన్నారు, డాక్టర్ సౌజన్య గతం ఇదే కళాశాల కు ప్రిన్సిపాల్ గా 3 సంవత్సరాలు పనిచేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ సౌజన్య ను అబినందిచారు.

## రాయల్ ఎన్ఫీల్డ్ వాహన దొంగను పట్టుకున్న పోలీసులు

**దేవరుప్పుల, జై భీమ్ న్యూస్**




దేవరుప్పుల మండలం,ధరావత్ తండా వాసి వాంకుడోత్ దేవా నాయక్ కు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా 24 గంటల లోపు ఆ కేసును పాలకుర్తి సీఐ జానకి రామ్ పర్యవేక్షణలో దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ పిఎస్ సిబ్బందితో చాకచక్యంగా కేసును చేదించారు.శాలిగౌరారం మండలం,మనిమద్దే గ్రామానికి చెందిన శివరాత్రి పవన్ అనే వ్యక్తి దొంగిలించి వాహనాన్ని అమ్మడానికి వెళ్ళుచుండగా సింగరాజుపల్లి టోల్గేట్ వద్ద పట్టుకొని అరెస్టు చేశారు.ఈ కేసులో ప్రతిభను చూపిన పాలకుర్తి సీఐ జానకి రామ్,దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్,సిబ్బంది ని డిసిపి రాజ మహేంద్ర నాయక్,ఎసిపి అంబటి నరసయ్య అభినందించినారు.

# ఉద్యోగ జీవితంలో ఉత్తమ సేవలను అందించిన సమ్మయ్యలిహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో దేవులపల్లి సమ్మయ్య ఉత్తమ సేవలను అందించారని, వారి సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టరేట్ లో తహసీల్దారు హోదాలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్య కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవులపల్లి సమ్మయ్య సహోద్యోగులలో మృదు స్వభావిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. భావి జీవితంలో ఆనందోత్సాహాలతో కుటుంబ సభ్యులు, స్నేహితులలో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి సమ్మయ్య రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో ఉద్యోగ ప్రస్థానంలో మంచి పేరును తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ఇతర అధికారులు, టీజీవో టీఎన్జీవో సంఘాల నాయకులు పాల్గొని పదవీ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్యకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్య దంపతులకు కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు. రెవెన్యూ, ఇతర అధికారులు శాఖల అధికారులు, టీజీవో, టీఎన్జీవోస్ సంఘాల నాయకులు శాలువాలు పూలమాలలతో సమ్మయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో, టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా నాయకులు జగన్మోహన్ రావు, రాజేష్ కుమార్ గౌడ్, మాధవరెడ్డి, తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేదికలు తీర్చిదిద్దుతాడు - స్వహస్తాలతో గణపయ్య విగ్రహం దాతగా మారాడు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



దేవ, మానవ గణాలకు అధినాయకుడు.. గణేషుడు. 'గణానాం త్వా గణపతిగ్ం హవా మహే' అంటూ పూజల్లో అగ్రస్థానం అందుకున్నాడు. ఇండ్లల్లో సాధారణ నోములు మొదలుకొని వైదిక యాగాల వరకూ.. అన్నిటా తొలి పూజలు స్వీకరిస్తున్నాడు. ఇప్పుడు దేశవిదేశాల్లోనూ నిత్యపూజలతో అలరారుతున్నాడు.భక్తులు వివిధ రూపాలుగా భగవంతుని పట్ల తమ ప్రేమను చాటుకుంటారు. ఉన్నంతలో వారికి తోచినట్టుగా మంచి కార్యక్రమాలు చేపడుతారు. కొందరు సందర్భోచితంగా చేస్తే మరికొందరు ఎల్లప్పుడూ ఏదో ఒక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం వహిస్తూనే ఉంటారు. ఒక్కొక్కరి భక్తి ఒక్కో విధంగా ప్రదర్శిస్తారు. వినాయక చవితి సందర్భంగా పలువురు వివిధ రూపాలలో విఘ్నేశ్వరుడి విగ్రహాలను గత ఆరు సంవత్సరాలుగా అమ్మమ్మ (అద్దంకి అండలమ్మ) ఊరు ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి దాతగా తాడూరి రాము మారాడు.గణనాథుని విగ్రహాలను హైదరాబాద్,ఇతర ప్రాంతలలో విగ్రహాలను బహుకరించారు.సిరిసిల్లా జిల్లాకు చెందిన తాడూరి విజయ వెంకటనర్సయ్య దంపతులకు రాము కుమారుడు ఇలాగే ఏటా వినాయక చవితికి విగ్రహానికి దాతగా మారాడు.కానీ అతడికి ఓ ప్రత్యేకత ఉంది. అదేంటో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.ఆయనకు బొజ్జ గణపయ్య అంటే అమితమైన ఇష్టం. చిన్ననాటి (7 ఏళ్ల వయసు) నుంచే ప్రతీ ఏడాది వినాయకుడ్ని ఎవరికో ఒకరికి అందించడం మొదలుపెట్టారు. భక్తి శ్రద్ధలతో తన స్వహస్తాలతో ఏకదంతుని ప్రతిమలకు ప్రాణం పోస్తున్నారు. అంతేకాదు మండపాలను ఆయనే తీర్చిదిద్ది లంబోదరుడ్ని కొలువుదీర్చుతున్నారు. నిర్విరామంగా ప్రతిమలు తయారు చేస్తూ విఘ్నేషుని పట్ల ప్రేమ చాటుకుంటున్నాడు తాడూరి రాము.వినాయకచవితికి ఇంట్లో విగ్రహాన్ని ప్రతిష్టాలంటే ఏం చేస్తాం? తన స్వహస్తాలతో చేసిన విగ్రహాన్ని మాత్రమే కొలువుదీరుస్తున్నారు.ఇలా ప్రతి ఏటా విభిన్న ఆకృతులతో లంబోదరుడ్ని తీర్చిదిద్ది ప్రతిష్టిస్తున్నారు.గణపతి విగ్రహ దాత అనేది నిర్దిష్ట వ్యక్తి కాదు, వినాయకుడిని పూజించే భక్తులు ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగనాడు విగ్రహాలను ప్రతిష్టించి పూజిస్తారు. గణపతిని "అదృష్ట దాత", "అడ్డంకులను తొలగించేవాడు"గా భావిస్తారు ప్రతి ఇంట్లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు.

## డోర్నకల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన చంద్రమౌళి

**డోర్నకల్, జై భీమ్ న్యూస్**



డోర్నకల్ పోలీస్ స్టేషన్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ గా చంద్రమౌళిని నియమిస్తూ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన చంద్రమౌళి తాజాగా శాంతి భద్రతల విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ చంద్రమౌళి మాట్లాడుతూ డోర్నకల్ పిఎస్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యలను ఏలాంటి భయాందోళన చెందకుండా నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యలకు చట్టం ద్వారా పరిష్కారం చూపిస్తామని సీఐ తెలిపారు. డోర్నకల్ పిఎస్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, తదితర అక్రమ దందాలను ప్రజల సహకారంతో నిర్మూలిస్తామని సిఐ వెల్లడించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ ని డోర్నకల్ పిఎస్ పరిధి లోని సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బస చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలానికి చెందిన ఖానాపూర్ మండలం అయినపల్లిలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలకు శనివారం సాయంత్రం చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థులతో మమేకమై వారికి అందిస్తున్న ఆహారం, హాజరు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి దినచర్యపై ఆరా తీశారు. హాస్టల్ ప్రాంగణాన్ని, వంటశాలను, స్టోర్ రూం, కూరగాయలు భద్రపరిచే గదిని, హాస్టల్ పరిసరాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మమేకమై రాత్రి హాస్టల్లోనే కలెక్టర్ నిద్ర చేశారు.



# రామాయణపై ఆసక్తికర విషయాలు

**జటాయువు ప్రవేశంలో మొదటి భాగం ముగింపు**

**ముంబై,ఆగస్ట్30(జై భీమ్ న్యూస్):**

రెండు భాగాలుగా, 4వేల కోట్ల భారీ బడ్జెట్తో నిర్మిస్తున్న రామయణపై ఆసక్తికర వార్తలు వస్తున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత నమిత్ మల్హోత్ర చెబుతున్నారు. ఇకపోతే ఏదైనా సినిమాను, కథను రెండు భాగాలు చెప్పాల్సి వచ్చినప్పుడు మొదటి భాగం ఎక్కడ ముగిస్తారన్నది చాలా ముఖ్యం 'బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' అన్న ప్రశ్న 'బాహుబలి' విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అందరికీ తెలిసిన ఇతిహాస గాథను బాలీవుడ్లో 'రామాయణ'గా తీర్చిదిద్దుతున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా విడుదల కానుంది. మరి ఈ భాగం ఏ సన్నివేశంతో ముగిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. దాని పైనే చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. రాముడికి సీత జాడ గురించి 'జటాయువు' ఇచ్చే సందేశంతో ఫస్ట్ పార్ట్ను ముగిస్తారట. 'రామాయణ మొదటి భాగం జటాయువు మరణంతో ముగుస్తుంది. జటాయువుకు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇస్తారు. ఈ సన్నివేశంతో సీతాదేవిని ఎవరు అపహరించారో రాముడికి తెలుస్తుంది. అసలు యుద్ధం పార్ట్-2లో ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో రావణాసురుడి పాత్రను కన్నడస్టార్ యశ్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడి క్రూరత్వం, దయ, కనికరంలేని రాక్షస రాజుగా ఈ పాత్రను పూర్తిగా ఆవిష్కరిస్తారట. అందుకోసం ప్రత్యేకంగా కొన్ని సన్నివేశాలను డిజైన్ చేసున్నారు. అసలు రావణబ్రహ్మ నేపథ్యాన్ని ఒళ్లుగగురుపొడిచేలా తెరపై ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని రామాయణ టీ-మ్ స్వయంగా పంచుకుంది. దాదాపు రూ.4 వేల కోట్లతో తెరకెక్కుతున్న 'రామాయణ'కు నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. రాముడి పాత్రలో రణ్బీర్ కపూర్ (శశిస ఔశుస), సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. తొలిభాగం 2026 దీపావళికి, రెండోభాగం 2027 దీపావళికి రానున్నాయి.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యం






**విద్యార్థులు అనుకున్న లిలక్ష్యాన్ని సాధించలంటే దృఢమైన సంకల్పంతో పనిచేయాలి**
**మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంది. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించలంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీనికోసం విద్య, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. అప్పుడు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చని తెలియజేసారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా మహిళలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెడుతుందన్నారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.. ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతేకాకుండా మహిళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మీకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి నేనెప్పుడూ ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పే బ్యాక్ టు ది సొసైటీ దాతృతం

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్





కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థి జే. రాజమౌళి దాతృత్వం అబినందనియం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జే.కృష్ణవేణి, ఆచార్య గాదె సమ్మయ్య అభ్యర్ధన మేరకు, కళాశాల పూర్వ విద్యార్థి హైదరాబాద్, యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్ జే. రాజమౌళి విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రానికి రూపాయలు రెండు లక్షల యాబై ఆరు వేల విలువైన రోజు వారి సాదారణ సమస్యలకు ఉపయోగించే, ఓవర్ ది కౌంటర్ లబించే మందులను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ప్రిన్సిపాల్ ఆచార్య జే.కృష్ణవేణి, డీన్ ఆచార్య గాదె సమ్మయ్య సమక్షం లో ఆరోగ్య కేంద్ర మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య ఎన్. ప్రసాద్ కు అందచేసి మాట్లాడురు. నిరుపేద కుటుంబం లో జన్మించి, స్వయం కృషి తో, ఫార్మా రంగం లో అంచెలు అంచెలు గా ఎదిగి, సమాజానికి తమ చేతనైనంత మేరకు, తమ వంతు సహాయం చేసే ఉదార స్వభావం కలిగి ఉన్న రాజమౌళి ని అబినందించారు, తాను చదువుకున్న కళాశాల కు ఏదైనా (పే బాక్ టూ ది సొసైటీ) తిరిగి సహాయం చేయాలనే ఆలోచన అబినందనియం, వారి ప్రేరణ మరి కొంత మందికి మార్గదర్శకం అవుతుంది అని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ ఈ మందులను పునః పరిశీలించి, స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసి, అవసరం మేరకు అవసరార్థులకు అందచేయాలని ఆరోగ్య కేంద్ర మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య ఎన్. ప్రసాద్ కు సూచించారు, డీన్ ఆచార్య సమ్మయ్య మాట్లాడుతూ కరీంనగర్ లోని ఒక మారు మూల గ్రామం లో నిరుపేద కుటుంబం లో జన్మించి ఒక పేపెర్ బాయ్ గా, వంట మనిషి గా తన ప్రస్థానం ప్రారంభించి తన విద్యా అభ్యాసాన్ని ను కొనసాగించారు, ఫార్మసీ కళాశాల కాకతీయ యూనివర్సిటీ లో నిలబడుటకు అపారమైన కృషి చేసి యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఫార్మస్యూటికల్ సైన్సు నుంచి ఉత్తీర్ణత సాదించి, పది మందికి ఉపాది కలిపించే లక్ష్యం తో సొంతం గా ఫార్మ పరిశ్రమ ను స్థాపించారు. యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ 1986 స్థాపించి నేడు అంతర్జాతీయ స్థాయి కంపెనీ గా నిలబడింది, రాజ మౌళి విద్యార్థి లోకానికి ప్రేరణ, ఆదర్శంగా నిలిచారు, అదే విధంగా స్వయం శక్తి తో అత్యుత్తు స్థాయి చేరుకొని ఇండియన్ డ్రగ్ మన్యుఫ్రక్టురింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా దశాబ్ద కాలం పని చేసి జాతీయ, అంతర్జాతీయ అవార్డ లు సాదించి, ఈ తరం విద్యార్థి లోకానికి స్పూర్తి దాయకం గా ఉన్నారు, ఈ కార్యక్రమం లో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో తన పత్తి పంట తానే పీకేసిన రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్



వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండాకు చెందిన భూక్యా బాలు నాయక్ అనే రైతు తనకు ఉన్న భూమి లో పత్తి పంట సాగు చేస్తున్నారు గత నెల రోజులు గా యూరియా దొరకకపోవడంతో మనోవేదన గురై ఆత్మహత్య ప్రయత్నం చేయగా తన భార్య, గ్రామస్తులు కలిసి ఆపారు తన గోడు దయన్నకి తెలియాలని దయన్న రావాలని లేనిపక్షంలో తాను ఆత్మ హత్య చేసుకుంటానని అనగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే రైతు వ్యవసాయ పంట వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ క్షేత్రానికి కి వెళ్లి రైతు దీన స్థితి కి చలించి వరంగల్ కలెక్టర్ గారికి ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే రైతులకు యూరియా ఇవ్వాల్సిందిగా కోరారు. ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులుగా వేదిస్తున్నారని, కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ రోజు యూరియా దొరకక తన పంటపొలాన్ని నాశనం చేసుకునే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది. ఎరువుల సరఫరాలో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది. నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు. రైతులకోసం నాడు కెసిఆర్ గారు కరెంట్ కోతలు లేకుండా, సాగునీరు సమస్యలు రాకుండా ఎరువుల కొరత లేకుండా చేస్తే ఈ దూర్మార్గపు ప్రభుత్వం అన్నింట్లో ముందు చూపు లేక బంగారు తెలంగాణగా ఉన్న రాష్ట్రాన్ని కనీసం బతుకుదెరువు కూడా లేకుండా చేస్తుంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి సాగునీరు అందక, యూరియా కొరతతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు రైతులు ఉన్నారు.



# వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రోషన్ గైక్వాడ్

జై భీమ్ న్యూస్ హన్మకొండ



వరంగల్ నగరానికి చెందిన రోషన్ గైక్వాడ్.తండ్రి పేరు కైలాష్ గైక్వాడ్ ను వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమిస్తూ నేషనల్ హెడ్ ఐ. వై.సి. సోషల్ మీడియా శ్రీ మంజు జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రోషన్ గైక్వాడ్ యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జిగా పని చేశారు. 2023 శాసన సభ మరియు 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపునకు తనవంతు పాత్ర పోషించి ఎం.ఎల్.ఏ, ఎం.పి గెలుపునకు సహకారం అందించారు. తన సేవలను పార్టీ గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చిన నేషనల్ హెడ్ ఐ. వై.సి సోషల్ మీడియా శ్రీ మంజు జైన్‌కి, నాకు ఈ పదవి రావడానికి సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, పిసిసి సభ్యులు బత్తినీ శ్రీనివాస్ రావు కి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు కి, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలియ్యాలి

**58, 59, జీవో ప్రకారం దరఖాస్తు చేసుకొని ఉన్న ప్రతి పేద కుటుంబానికి రెగ్యులరైజేషన్ పట్టాలు ఇవ్వాలి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్**



జై భీమ్ న్యూస్, హన్మకొండ

ఈరోజు 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ ఫేస్ టు లో సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారం సర్వే బృందం ఆలకుంట మల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది. లిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ మాట్లాడుతూ 58 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికి రెవెన్యూ పటానికి మంజూరు చేయాలని ఆయన అన్నారు అలాగే గత 15 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని పక్కా ఇంటిని నిర్మాణం చేపట్టి ప్రభుత్వము దారిద్ర రేఖకు దిగువగా ఉన్న ప్రతి పేదవాడికి కావలసిన అన్ని రకాల అర్హతలు ఉన్న తెల్ల రేషన్, కార్డ్ ఓటర్ గుర్తింపు, ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంటు బిల్లు ప్రభుత్వ ఆదాయం అని సంబంధించిన అన్ని పనులు చెల్లిస్తూ ఉన్నారు. కానీ ఇప్పటికీ 15 సంవత్సరాలు గడుస్తున్న సైడ్ డ్రైన్, రోడ్ మంచినీటి కనెక్షన్ లేకపోవడం వలన అపరిశుభ్రమైన నీరు తాగుతూ రకరకాల అంటువ్యాధులకు గురవుతున్నారు వెంటనే వీరి యొక్క మౌలిక, స్థానిక సమస్యలు పరిష్కరించడంతోపాటు దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రెవెన్యూ పట్టా మంజూరు చేయాలని ఆయన కోరారు. లిఈ యొక్క కార్యక్రమంలో శివరాత్రి రాజు, మహిళా నాయకురాలు ప్రియాంక, రమా, రజియా, సాంబ లక్ష్మి,ఎల్ల స్వామి, సారయ్య, తిరుపతి, శేఖర్, కార్తీక్, యూసుఫ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేయాలి



జై భీమ్ న్యూస్ హన్మకొండ

తెలంగాణ జాగృతి హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో వృద్ధులకు కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం పెంచిన 4000/- రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేయాలనీ, హన్మకొండ జిల్లా లోని మల్లారెడ్డి పల్లి లో వృద్ధులను కలిసి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న జాగృతి నాయకులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిఆదేశాల మేరకు ఇక్కడ కు వచ్చామని, మీకు పెంచిన పెన్షన్స్ రేవంత్ రెడ్డి, ప్రభుత్వం అమలు చేస్తున్నడా అని అడిగి తెలుసుకున్నారు.. దానితో వృద్ధులు అంత ముక్తా కంఠం తో కెసిఆర్ ఇచ్చిన 2000/- తప్ప ఇప్పటికి పెంచిన పెన్షన్స్ ఇస్తలేరని తెలిపారు, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని నిలదీయాలని అన్నారు. అనేకమైన హామీలు ఇచ్చి అబద్దాల మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పాలంటే స్థానిక ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని, పర్లపల్లి శ్రీశైలం అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు నామిండ్ల అరుణ్, దెయ్యాల నాగరాజు, బండల రత్నాకర్, బండ రమణ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విధార్భను మించిన ఆత్మ హత్యాల తెలంగాణ

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతు, తెలంగాణ ను 20 నెలల్లో విదర్భ ను తల తన్నే ఆత్మ హత్యల తెలంగాణగా రేవంత్ సర్కార్ చేసిందని, శ్రీకాంత్ గౌడ్ దుయ్య పట్టారు, ఒక వైపు సర్పంచ్ లు బిల్లు లు రాక నిన్నటికి 08 మంది ఆత్మ హత్య చేసుకున్నారని అన్నారు,అప్పులు చేసి వడ్డీ కట్టాలెక బిల్లులు రాక అవస్థలు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వారిని కరుణించటం లేదు, 15 ఆర్థిక సంఘం నిధులు నేరుగా నాడు గ్రామ పంచాయతీ లకు మల్లించి నాడు గ్రామ ప్రగతిని పరిగెత్తించిన చరిత్ర కెసిఆర్ ప్రభుత్వం ది అయితే, నేడు గ్రామాలు పారిశుధ్యం పడకేసి, గ్రామాలన్నీ రోగాల బారిన పడుతున్నాయన్నారు, ఇప్పటి కి రైతు లు 713 మంది ఆత్మ హత్య చేసుకున్నారు, నేతన్నలు 45 మంది, ఆటో కార్మికులకు అభయ హస్తం ద్వారా 12,000/- జీవన భృతి ప్రకటించి, ఇవ్వకుండా ఉండటం తో 155 మంది ఆటో కార్మికులు ఆత్మ హత్య చేసుకున్నరన్నారు,107 మంది గురుకుల పిల్లలు ఆత్మ హత్యలు చేసుకున్నారు. ఇలా కాంగ్రెస్ సర్కార్ చేతిలో మోసపోయి, ఆత్మ హత్యల తెలంగాణగా మారేలా రేవంత్ సర్కార్ చేసిందీ అన్నారు.. గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, డయేరియా, విష జ్వరాలు ప్రభాలుతున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీసం జనరల్ మెడిసిన్ లేని పరిస్థితులు, కుక్క కాటుకు రేబిస్ టీకాలు లేని పరిస్థితి, ప్రసుతి వార్డు ల్లో సాకార్యాల లేమి, ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ లేక మాత శిశువులు 69 మంది చనిపోయారన్నారు, అకాల వర్షాలు క్లౌడ్ బ్రష్ట తో కామారెడ్డి, ఎల్లారెడ్డి, మెదక్, ప్రాంతాల్లో తీరాని నష్టం సంబవించిన ప్రభుత్వం కి సోవి లేకుండా వ్యవహారిస్తుంది అని, విపత్తు నిర్వహణ నిధులు విడుదల ఎందుకు చేయలేదని శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు.. తక్షణమే ప్రభుత్వం చేస్తున్న ఈ తప్పుడు పనులను సవరించుకొని, ప్రజలకు మేలు చేయకుంటే తెలంగాణ జాగృతి ప్రజా మద్దత్తుతో మా కార్యాచరణ ప్రకటిస్తాం అని ప్రభుత్వం ని హెచ్చరించారు.

## కే.యూ వి.సి ఆచార్య ప్రతాప్ రెడ్డి ని కలిసిన బీ.సీ అధ్యాపకుల అసోసియేషన్ బాధ్యులు



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

బి.సి. అధ్యాపకుల నూతన అసోసియేషన్ బాధ్యులు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ను మర్యాదపూర్వకంగా కలిసారు, వీరిలో అధ్యక్షులు డాక్టర్ జి.కిష్టయ్య, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎర్రబోజ్జు రమేష్, బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్, డాక్టర్ అకుతోట శ్రీనివాసు, డాక్టర్ శంకర్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ గోపి, డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రాధిక, డాక్టర్ ఉషా కిరణ్మయి ఇతర అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులు,దివ్యాంగులకు సమస్యలను సత్వరంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







**జై భీమ్ న్యూస్ వరంగల్**

వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రజావాణిలో అందించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వృద్ధులు, దివ్యాంగుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారులు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న టీఎస్ ఆర్.టి.ఐ కమీషనర్లు





**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.ఐ కమీషనర్ లు పి.వి శ్రీనివాసరావు, బి. అయోధ్య రెడ్డిలు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కమీషనర్లకు ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ సిబ్బంది, దేవాలయ పర్యవేక్షకులు కాంతికుమార్, సిబ్బంది తదితరులున్నారు.

## పింగిళి కళాశాల కామర్స్, బి.బి.ఏ విద్యార్థులకు ఆన్ ద జాబ్ ట్రైనింగ్





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) కామర్స్, వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆన్. ద. జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిస్ప్ కంపెనీ ప్రాజెక్ట్ లీడర్ ఏ. నగేష్ , మానిటరింగ్ మేనేజర్ భాస్కర్ తివారి పాల్గొన్నారు. ముఖ్యంగా వీరు ఓ.జె.టీ, కరికులంకు సంబంధించిన అంశాలలో వచ్చే మార్పులకు అనుగుణంగా పరిశ్రమలో జరుగుతున్న పరిణామాలను విపులంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా కష్టపడి ఓ.జే.టి కార్యక్రమాలు అన్నిటిని సద్వినియోగపరచు కోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ. సారంగపాణి మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో కార్పొరేట్ రంగంలో స్థిరపడాలని సూచించారు. బీ.బీ.ఏ కోఆర్డినేటర్ డాక్టర్ వి.సుమలత , డాక్టర్ రాజి రెడ్డి, సమత ,డాక్టర్ పి. సురేష్, వివిధ విభాగాల అధిపతులు,భోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో దారుణం క్షుద్రపూజలకు యువతి బలి





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు యువతిని బలిచ్చినట్లు తెలుస్తోంది. జాతీయ రహదారి కాటారం- భూపాలపల్లి మార్గంలోని కాటారం శివారు మేడిపల్లి అటవీ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో కుళ్లిపోయిన స్థితిలో ఓ యువతి మృతదేహం లభ్యమైంది. యువతిని జిల్లాలోని చిట్యాల మండలం ఒడితలకు చెందిన కప్పల వర్షిణిగా గుర్తించారు. ఘటనా స్థలంలో నిమ్మకాయలు, పసుపు, కుంకుమ ఆనవాళ్లు ఉండటంతో క్షుద్రపూజలు చేసి బలిచ్చారనే ఆరోపణలు వినపడుతున్నాయి. ఈ నెల 6న చిట్యాల పోలీస్ స్టేషన్‌లో వర్షిణి కనిపించడం లేదంటూ మిస్సింగ్ కేసు నమోదైంది. డెడ్‌బాడీ పక్కన ఆధార్ కార్డు లభించడంతో దాని ఆధారంగా వర్షిణిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మెడిపల్లి అటవీ ప్రాంతం గుండా వెళ్తున్న పలువురు వాహనదారులు రహదారి సమీపంలో యువతి మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారి సమాచారంతో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జునరావు, ఎస్సై శ్రీనివాస్ వెళ్లి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహం పక్కనే యువతి ఆధార్ కార్డు, కుంకుమ, నిమ్మకాయలు పడి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. వాటి ప్రకారం చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణి (22) అనే యువతిగా నిర్ధారించారు. వర్షిణీ తండ్రి కుమారస్వామి రెండు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆ ఆవేదనతో ఈ నెల 3న వర్షిణీ ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో తల్లి కవిత పలుచోట్ల ఆరా తీసి 6వ తేదీన చిట్యాల ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మిస్సింగ్ కేసుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వర్షిణీ మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది.

**పలు అనుమనాలు..**

ఇంటినుంచి వెళ్లిపోయిన వర్షిణీ అనుమానస్పందంగా మృతి చెందడంపై పలు రకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 3వ తేదిన ఇంటి నుంచివెళ్లిన వర్షిణీ ఇంతకాలం ఎక్కడ ఉందనే అనుమానాలు వస్తున్నాయి. ఆమెను ఎవరైనా నమ్మించి తీసుకువెళ్లి అత్యాచారం చేసి హత్య చేశారా? అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. 20 రోజుల క్రితం అదృశ్యమైన యువతి ఈ అడవిలోకి ఎందుకొచ్చింది. హత్య చేశారా లేక ఆత్మహత్య చేసుకుందా..? చంపి మృతదేహాన్ని పడేసి... ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారా.. అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు సమాచారం. యువతిని చంపి క్షుద్రపూజల వైపు దృష్టి మళ్లేలా చేశారా అనేది తేలాల్సి ఉంది.ఇప్పటికే పోలీసులు సీసీ కెమెరాలు, కాల్ డేటా సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలోనే మిస్టరీని ఛేదిస్తామని పోలీసులు తేల్చి చెప్పారు.

## ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ

**నెల్లూరు,ఆగస్ట30(జై భీమ్ న్యూస్):**

ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ఎ÷-లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.

## పింగిళి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1,2, 3, ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని కళాశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా, నీరు నిలిచి ఉండకుండా శుభ్రంగా ఉంచాలని అన్నారు. అధ్యాపకులు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు కళాశాల పరిసరాలలో ఉన్న కలుపు మొక్కలను పెరికి వేసి, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి శుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. యం. అరుణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి.మమత, అధ్యాపకులు డా. బి సువర్ణ, డా. ప్రశాంతి, జ్యోతి, డా. లఖాన్ సింగ్, పి. రామ్ రెడ్డి అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఆకుల రాజేందర్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు**





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

జే.ఏ.సీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ ఫోరం అధ్యక్షులు భరత్ కుమార్ ,రాష్ట ఫోరం కార్యదర్శి ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామని అంబేద్కర్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగస్తులతో బారి ర్యాలీ తీస్తున్నామని అట్టి ర్యాలీలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియచేయాల్సిందిగా కోరారు.కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో విధంగా సిపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట జేఏసీ తీసుకున్న కార్యాచరణలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, జేఏసీ నేతలు సంపత్ రావు,టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, శ్యామ్ సుందర్, కేంద్ర సంఘ నాయకులు రాము నాయక్,విద్యాశాఖ ఫోరం కార్యదర్శి రాజేశ్వర్, ప్రసాద్,సుధాకర్, గౌస్,శ్రీనివాస్, అలీం ,శైలజ,జిల్ టీ.ఎన్.జి.ఓస్ నేతలు రాజేష్ ఖన్నా, భారత్,రాజీవ్,ప్రణయ్,పృథ్వి, నిఖిల్,మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త టెక్నాలజీ పట్ల పట్టు సాధించాలి



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

"మార్కెట్ డిమాండ్ లకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయటానికి అధ్యాపకుడు సిద్ధం కావాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి అధ్యక్షతన నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాల ""డేటా డ్రివెన్ టీచింగ్ బిజినెస్ అనాలటిక్స్ అండ్ పవర్ బి.ఐ. ఫర్ ఎద్యుకేటర్స్". ముగింపు సమావేశం లో ముఖ్య అతిదిగా పాల్గొని అధ్యపకులను ఉద్దేశించి ప్రసంగించారు, కటినమైన పని ని సరళతరం చేస్తుంది కృత్రిమా మేధా అన్నారు, లెర్నింగ్ నిరంతర ప్రక్రియ అన్నారు, మానవ మేధస్సు కు ప్రత్యమ్నాయం లేదు ఐనప్పట్టికి నూతన టెక్నాలజీ పట్టు అధ్యాపకుడు కలిగి ఉండాలి, సిలబస్ కు అనుగుణంగా అతని పట్టు సాదించాలి అన్నారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా కోర్సు ల రూపకరణ జరుగుతున్నా నైపధ్యం విద్యార్థి అవసరాలకు తగ్గట్టుగా తాను సిద్ధం కావాలి అన్నారు, ఇటువంటి కార్యశాలల ద్వార చాల కొత్త విషయాలు బోధపడుటై అన్నారు, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అమరావేణి ని అబినందించారు, ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య రాజేందర్ కట్ల, పాఠ్య ప్రణాలిక అధ్యక్షురాలు ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య ఎస్. నరసింహ చారి, డాక్టర్ ఫణింద్ర, డాక్టర్ ప్రగతి తో పాటు విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల ఎం.బి.ఎ అధ్యాపకులు పాల్గొన్నారు. కామర్స్ విభాగ కార్యశాల ముగింపు సమావేశం లో ప్రసంగిస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి.

# గణేష్ నిమజ్జనానికి డీజే లకు అనుమతి లేదు

**పస్రా సీఐ దయాకర్**

**పస్రా, జై భీమ్ న్యూస్**

గోవిందరావుపేట మండలంలో ఈనెల 27 తారీకు నాడు ప్రారంభమైన వినాయక చవితి పండుగను చివరి రోజున నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి డీజే కానీ సౌండ్ బాక్స్ లు గాని పెట్టరాదని పస్రా సిఐ దయాకర్ తెలిపారు. గణేశుని నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో భక్తిశ్రద్ధలతో తీసుకెళ్లాలి డీజే లు, సౌండ్ బాక్సులు పాటలు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని తెలిపారు. గోవిందరావుపేట, తడ్వాయి మండలంలోని డీజే ఓనర్లను పిలిచి వారికి తగు సూచనలు తెలియజేశారు. ఎవరైనా నిమజ్జనం రోజు డీజే లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పస్రా ఎస్సై కమలాకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలిలివరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**జై భీమ్ న్యూస్ వరంగల్**

పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్.ఐలు యాకుబ్ మొహినూద్దీన్, మహమ్మద్ అలీ, రాధే శ్యామ్ శర్మ, యాదగిరి, నందమ చారి, ఏ.ఎస్. ఐలు జీలాని, సురేందర్, హెడ్ కానిస్టేబుళ్ళు ముత్తయ్య, యాకుబ్ పాషా, శ్రీనివాస్ వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర,ఆర్. ఐలు సతీష్,స్పర్జన్ రాజ్,శ్రీనివాస్, శ్రీధర్ చంద్రశేఖర్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

**పోలీస్ జాగిలాని కి పదవీ విరమణ కార్యక్రమం..**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 12 వసంతాలు సేవలందించిన పోలీస్ జాగిలం బ్రోనో కు పోలీస్ అధికారులు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ఘ కాలంగా సేవలందించిన బ్రోనో ను ఘనంగా సత్కరించారు. ట్రాకర్ జాగిలంగా గుర్తించబడిన బ్రోనో పోలీస్ శాఖలో చేరిన నాటి నుండి 15 కేసులు నిందితులను గుర్తించడంతో పాటు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్లలో బ్రోనో పలు పతకాలను సాధించింది. ప్రస్తుతం దీని శిక్షకుడిగా ఏ.హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ వ్యవహారించారు.

# వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష -డాక్టర్ సత్య శారద కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్






**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లాలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు సీకేఎం , ఎంజీఎం వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం వరంగల్ కలెక్టరేట్ చాంబర్లో డాక్టర్ సత్య శారద కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ గారి అధ్యక్షతలో జరిగినది. ముందుగా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు తెలుసుకొని వాటిలో ఉన్న సమస్యలను అధిగమించడానికి పరిష్కార మార్గాలను తెలిపారు. సికేఎం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల్లో అంతరాయాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేడియాలజిస్ట్, మత్తు డాక్టర్లు ,కొరత ఉండటం వలన సేవలు అందించడానికి అంతరాయం జరుగుతున్నది అందువలన వెంటనే స్పందించి ఎంజిఎం నుండి రేడియాలజిస్టను, మత్తు డాక్టర్లను డిప్యూటీషన్ పైన సీకేఎం లో పనిచేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి రెగ్యులర్ సూపరింటెండెంట్ ఏర్పాటుకు డీఎంఈ హైదరాబాద్ వారి తో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో పని చేసే డాక్టర్లు సమయపాలన పాటించాలని, ప్రతి రోజు డాక్టర్ల పేర్లు ,డిపార్ట్మెంట్ ,సెల్ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించినారు. ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంజీఎం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉన్నందున అట్టి ఇన్ఫారాస్ట్రక్చర్ కొరకు మంత్రులను లేదా డిఎంఈని సంప్రదించి తగిన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు. ప్రజలు వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు వారికి తగిన వైద్య సేవలు అందించాలని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సమన్వయముతో పనిచేసి సమయపాలన పాటించి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగులు కార్యస్థానంలో ఉంటూ సమయపాలన పాటించి సేవలందించాలని, ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, డిప్యూటీ డాక్టర్ మురళి, సీకేఎం హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట సూపర్డెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనదాస్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉంటాం

**అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తాం.. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29 వ డివిజన్ వరంగల్ రామన్నపేట లోని రఘునాథ్ కాలనీకి చెందిన సూరి హైమావతి దంపతుల ఇల్లు శుక్రవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోగా... శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఘటన స్థలాన్ని బాధితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సూరి హైమావతి దంపతుల ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది... ఈ దురఘటన బాధాకరం సూరి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రూ.10 వేల తక్షణ సాయాన్ని అందించారు. సూరి పొట్టకూటి కోసం చేసుకునే చిరు వ్యాపార సామాగ్రి, నిత్య అవసర వస్తువులు, ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న నగదు కాలిపోయి ఆ కుటుంబం వీధిన పడిందని వారికి అండగా ఉంటామని అన్నారు. స్థానిక మేయర్ డివిజన్ లో అగ్ని ప్రమాదం జరిగిన స్పందించకపోవడం, స్థానిక ఎమ్మెల్యే బాధితులను కలవకపోవడం వారి బాధ్యతరాహిత్యం అని విమర్శించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు రూ 2 లక్షల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సూరి కుటుంబానికి అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, నాయకులు షఫీ, రాము, శేఖర్, జగన్, రమేష్, క్రాంతి, చందు, రాజు, రెహమాన్, జావీద్, సారంగం, సమ్మయ్య, చందర్, నాగమణి, తైసిన్, ప్రసాద్, రాజేష్ , అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా అధ్యక్షతన మండలి బిఎసి సమావేశం

**చర్చించాల్సిన అంశాలపై ఎజెండా ఖరారు**

**హైదరాబాద్,ఆగస్ట్30(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఎసి సమావేశం నిర్ణయం తీసుకోవడం విశేషం.

## తప్పిపోయిన బాలుడుని తల్లిదండ్రులకు అప్పగించిన సుబేదారి పోలీసులు

సిబ్బందిని అభినందించిన ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన మాదాసి అజయ్ భార్య సుమతి జీవనోపాధి నిమిత్తం హనుమకొండ టీచర్స్ కాలనీ, అమృత్ అపార్ట్మెంట్స్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. వీరికి విహాన్ అనే మూడు సంవత్సరాల బాలుడు ఉన్నాడు. ఆ బాలుడు అనుకోకుండా తప్పిపోయి ఎక్సైజ్ కాలనీ ప్రాంతంలో తిరుగుచుండగా, బ్లూకోల్ట్ కానిస్టేబుల్ కుమారస్వామి బాలుడు తప్పిపోయాడని గమనించి బాలుడిని సురక్షితంగా సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. తరువాత పోలీసులు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించి, చిన్నారిని వారి సంరక్షణలో అప్పగించారు. ఈ సందర్భంలో బాలుడిని సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ కుమార్ స్వామి, హెడ్ కానిస్టేబుల్ సునీతను అభినందించిన సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్.

## ఏడుగురు సిపిఐ మావోయిస్టుల లొంగుబాటు

వివరాలు వెల్లడించిన ములుగు జిల్లా ఎస్పీ



**ములుగు, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లాలో ఏడుగురు నిషేధిత సిపిఐ మావోయిస్టులు జిల్లా ఎస్పీ శబరీష్ ఎదుట శనివారం లొంగిపోయారు పోరుకన్న ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి అనే అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీసులు సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు సంయుక్తంగా ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న ఏడుగురు సభ్యులలో నలుగురు మహిళలు ముగ్గురు యువకులు లొంగిపోయారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాలం చెల్లిన సిద్ధాంతాలతో యువత జీవితాలతో ఆడుకోవద్దని వెంటనే లొంగిపోవాలన్నారు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందన్నారు మన ఊరికి తిరిగి రండి కార్యక్రమంలో భాగంగా ఏడుగురు సభ్యులు లొంగిపోయారన్నారు వారిలో ఒకరు ఏరియా కమిటీ సభ్యుడు ముగ్గురు పార్టీ సభ్యులు ఒకరు పూజారి కాంకేర్ ఏరియా అధ్యక్షుడు మరొకరు సభ్యుడు చైతన్య నాట్యమండలి సభ్యురాలు ఉన్నారు మావోయిస్టు పార్టీ క్షీణిస్తున్న తరుణంలో ప్రభుత్వం పిలుపును అందుకొని క్యాడర్ తో కలిసి లొంగిపోవాలని ఎస్పి పిలుపునిచ్చారు లొంగిపోయిన ఏడుగురు సభ్యులకు తక్షణ సహాయం గా రూ 25000 చెప్పులు చెక్కులు పంపిణీ చేశారు మిగిలిన రూ 7 లక్షల మొత్తాన్ని ఊదాలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్ నారాయణ తుకారం ములుగు డి.ఎస్.పి రవీందర్ సీఐ రమేష్ ఎస్సైలు తిరుపతిరావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలలో డీజే సౌండ్ నిషేధం

దంతాలపల్లి ఎస్సై రాజు

**దంతాలపల్లి, జై భీమ్ న్యూస్**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో సౌండ్ సిస్టం డీజే లు నిషేధమని పోలీసులు ఆదేశాలను తిరస్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు అన్నారు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసి పలు సూచనలు చేయడం జరిగింది సౌండ్ పెట్టడం వల్ల మనుషుల ప్రాణాలకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని యువత తాగిన మత్తులో ఎవరు మాట వినక గొడవలు జరుగుతాయని తెలిపారు ఒకవేళ డీజేలు పెట్టిన ఎడల కేసులు నమోదు చేస్తానని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎంఆర్ఓ సునీల్ రెడ్డి ఎంపీడీవో విజయ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




## రవాణా సర్వీసులకై ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కి వినతిపత్రం అందజేత

మండల కాంగ్రెస్ ఎఎంసి వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు

**హన్మకొండ జిల్లా(కమలాపూర్) జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలంలోని కొన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలు సరిగా లేకుండా గ్రామస్తులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యలపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నర్సింగారావు ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కమలాపూర్ మండల కాంగ్రెస్ ఎఎంసి చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, సమ్మక్క సారక్క చైర్మన్ కన్నూర్ నల్లాని సురేష్, మత్స శాఖ మండల అధ్యక్షులు అంబరబోయిన అనిల్, నూక వేణు, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంకట్ సానుకూలంగా స్పందించడం జరిగింది.



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : షీ టీం ఎస్ఐ సునంద



**నెల్లికుదురు. జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని నెల్లికుదురు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు, నెల్లికుదురు పోలీస్, షీ టీం, భరోసా మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబు, షీ టీం ఎస్సై సునంద విద్యార్థినులకు మార్గదర్శనం చేస్తూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, 18 ఏళ్ల లోపు వారు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టంచేశారు. అలాగే విద్యార్థినుల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యం అని, మహిళలు ఎక్కువగా పరిచయమైన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎటువంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలి అని సూచించారు. ఫిర్యాదు దారుల వివరాలు ఎల్లప్పుడూ గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళా బాలల రక్షణ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ . శ్రీనివాస్ రెడ్డి స్టూడెంట్స్ కౌన్సిలర్ సుధాకర్, అధ్యాపక బృందం, షీ టీం, భరోసా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి"



**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందిన ఎస్.ఐ లు ఎం సంజీవరెడ్డి, డి నాగేశ్వరరావు లను ఘనంగా సత్కరించారు. శాలువా, పులమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది ఎన్నో త్యాగాలు, కష్టసుఖాలతో కూడుకున్నది. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం సేవలందించడం గొప్ప విషయం" అని అన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ ఒక సహజమైన ప్రక్రియ అని గుర్తుచేశారు. నిజాయితీగా సేవలందించిన ఎస్ఐ ల సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, కుటుంబ సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఆర్ఐలు అనిల్ కుమార్,నాగేశ్వర్ రావు, సోములు ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిఘా వ్యవస్థతో సురక్షితం

శంషాబాద్ డిసిపి రాజేష్
రూ. 3.50 లక్షల విలువైన సిసి కెమెరాలను ప్రారంభించిన పోలీసులు
నిఘా నీడలో కంసాన్ పల్లి
గ్రామంలో అక్రమాలు అరికట్టడమే లక్ష్యం
మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి
కార్యక్రమానికి హాజరైన ఏసీపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, రూరల్ సీఐ నర్సయ్య



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సొంత ఖర్చులతో దాదాపు 3 లక్షల 50వేలు రూపాయలతో తన సొంత గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి సామాజిక సేవలను పోలీస్ శాఖ అభినందించింది. శనివారం మండలంలోని కంసాన్ పల్లి గ్రామానికి పండుగ రోజుగా చెప్పుకోవచ్చునీ డిసిపి రాజేష్ తెలిపారు. షాద్ నగర్ నియోజక వర్గం గ్రామాలలో ఏ నాయకుడు చేయనటువంటి సాహసం కంసాన్పల్లి ముద్దుబిడ్డ బసిరెడ్డి నరేందర్ రెడ్డి చేయడం శుభసూచకం అని పలువురు కొనియారు. గ్రామంలో సొంత ఖర్చులతో దాదాపుగా 3,50,000 రూపాయల వరకు నిధులు వెచ్చించి గ్రామం మొత్తంలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కాకుండా దాని పూర్తి బాధ్యత తానే ముందుండి చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అధికారం లేకపోయినా గ్రామం మీద మమకారంతో ఎంతటి అభివృద్ధికైనా వెనకాడకుండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తూ గ్రామాన్ని షాద్ నగర్ నియోజకవర్గంలో కంసాన్పల్లి గ్రామాన్ని ముందు ఉంచడం జరుగుతుంది కాబట్టి ఇట్లాంటి నాయకుడు దొరకడం కంసాన్పల్లి గ్రామం చేసుకున్నటువంటి అదృష్టంగా చెప్పుకోవచ్చు ఈ సీసీ కెమెరాలు ఓపెన్ చేయడానికి ముఖ్యఅతిథిగా డిసిపి రాజేష్ విచ్చేయడం జరిగింది. రాజేశ్ మాట్లాడుతూ కంసాన్పల్లి గ్రామంలో ఇకపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్రమాలు దోపిడీలని అరికట్టే విధంగా పోలీసు వాళ్లకు సహకరిస్తూ తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన నరేందర్ రెడ్డిని అభినందించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలకు యువకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్, రూరల్ సీఐ నర్సయ్య, ఎస్సై శరత్, పెద్దలు శేఖర్, రాములు నాయక్, వహాబ్, వార్డు మెంబర్లు బాలవర్ధన్ రెడ్డి , చింతకింది నర్సింలు, వెంకటయ్య, యాదయ్య, తుపాకుల తిరుపతయ్య, కాకరజాల మల్లేష్, బాల్రాజ్, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, తోట రమేష్, రామస్వామి, విజయ్, అజయ్, సాయి, చెన్నయ్య ,కారోబార్ నరసింహులు, కాకజాల కృష్ణయ్య, జి నర్సింలు ,బి రాజు, ఆవ వెంకటేష్, యాదయ్య, అంజయ్య ,చంద్రశేఖర్, నర్సింలు గౌడ్ ,ఎం చెన్నయ్య, బైండ్ల శివ, మిద్దె కృష్ణయ్య, జి రాజు, ఏ నర్సింలు, డాక్టర్ యాదయ్య, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మరో ఏడుగురు మావోల లొంగుబాటు

**ములుగు,ఆగస్టు30(జై భీమ్ న్యూస్):**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ– సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

## సిఎం రేవంత్‌తో సిఎస్ భేటీ

**హైదరాబాద్,ఆగస్టు30(జై భీమ్ న్యూస్) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అల్లు అరవింద్ ఇంట విషాదం


**అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత**
**భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు**

అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనక రత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుం బాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టాఉన్న వారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమ య్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.












## దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజి

**సువ్విసువ్వి పాటకు వేలాది లైక్‌లు**

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది. ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ-న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





## చిరుతో...వెంకటేశ్ చేరేది అప్పుడే

'మన శంకరవరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు- అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు- యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.